Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 13 సోమవారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 111 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-






### అవసరం ఉన్న చోట విపక్ష నేతల

## అనుభవాన్ని ఉపయోగించుకుంటాం

మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

తాను ఎవరి సలహాలైనా స్వీకరిస్తానన్న సీఎం

తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టీకరణ

మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం అనుకుంటే తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పలు రాష్ట్రాల్లో అధికార, విపక్షాలు అని తేడా లేకుండా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయని అన్నారు. తనకు ఎటువంటి భేషజాలు ఉండవని, ఎవరి నుంచైనా సలహాలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యాసాగర్ రావు వంటి వ్యక్తుల అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా పాటుపడుతున్నామని అన్నారు. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదని... ప్రపంచ నగరాలతో అని తమ వైఖరిని చాటిచెప్పారు. కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుందని... మెట్రో, ఆర్ఆర్ఆర్ అంశాల్లో సహకారం అందించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని రేవంత్ వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా


## ఒక్కరైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారా? : హరీశ్‌రావు

2



తెలంగాణ వీణ

రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిగ్గులేకుండా సంబరాలు చేయమంటున్నారని.. కానీ గ్రామాలకు వస్తే కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీస్తున్నారని తెలిపారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నిలబెట్టుకుందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 9 వేల రూపాయలను ఏటా రైతులను ముంచుతున్నదని హరీశ్‌రావు తెలిపారు.



16 మందిని బలిగొన్న

## కాలిఫోర్నియా కార్చిచ్చు..

అమెరికా చరిత్రలో దారుణ విపత్తు అన్న ట్రంప్

2

## పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : డిప్యూటీ సీఎం భట్టి

**తిమ్మాజిపేట, జనవరి 12 :తెలంగాణ వీణ**

ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క(%ణవజూబ్ఎ జవీ దీష్ట్రఫ్ఆ%) అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో రూ.3.45 కోట్లతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్‌స్టేషన్‌కు ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎంపీ మల్లు రవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు అభివృద్ధికి రానున్న ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీని కూడా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా కృష్ణానీటిలో ప్రతిచుక్కను ఒడిసిపట్టి తాగునీటితోపాటు 12లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ ఉన్నాయి ..

## ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

2





# ద్వారకా నగర్ శ్రీ అభయాంజనేయ, స్వామి ఆలయ స్థలాన్ని కాపాడండి. కాలనీ వాసులు..

**బిజెపి జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్ ని కలసి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు**

**తెలంగాణ వీణ మేడిపల్లి జనవరి 12**


బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ద్వారకా నగర్ కాలనీలో దాదాపు 800 గజాల అభయాంజనేయ స్వామి స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేయాలని చాలా ప్రయత్నాలు చేస్తున్నారని. బిజెపి జిల్లా అధ్యక్షులు. పటోళ్ల విక్రం రెడ్డి ఆధ్వర్యంలో ఈ స్థలాన్ని కాపాడాలని కాలనీ వాసులు అందరూ కలిసి ఆదివారం నాడు ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎరుపుల మహేష్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ జనవరి 12 ఇల్లంతకుంట**


ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి ఇల్లంతకుంట సేవా సమితి అధ్యక్షుడు మామిడి పర్శరామ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మోహన్ రావు, , ఒగ్గు నర్సయ్య, కూనుబోయిన బాలరాజు, మాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన ఆదర్శ ధర్మ విధానాలు, సన్మార్గంలో యువత ప్రయాణించాలి, దేశభక్తి, దైవభక్తి అలవర్చుకోవాలని ప్రపంచానికి సోదర భావాన్ని చూపించి హిందుత్వం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన దేశభక్తి కలిగిన హైందవ సన్యాసి స్వామి వివేకానంద అని, యువత వజ్రతుల్య సంకల్పంతో ఉక్కు నరాలతో ఇనుప కండరాలతో అత్యంత శక్తివంతమైన సమాజాన్ని నిర్మించాలని, యువత మత్తు పదార్థాలకు, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని ప్రపంచాన్ని ఏకం చేయగల శక్తివంతమైన యువత భారతదేశంలోనే ఉందని ప్రపంచంలో అంతటికి భారతదేశం ఒక పూజ గది వంటిదని మన భారతమాతని ప్రతి ఒక్కరు తల్లిగా భావించాలని స్వామి వివేకానంద సూచించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్ మోహన్ రావు, నార్ల రామకిషన్, ఒగ్గు నర్సయ్య, కూనుబోయిన బాలరాజు, బత్తిని అంజన్న, తాటిపల్లి మహేష్, ఎం రాజు, ఏగుర్ల శ్రీనివాస్, కాసుపాక కిషన్, బొల్లం ధనంజయ్ భూమళ్ళ అనిల్, శ్రీను, సంతోష్ , వినయ్, కార్తీక్ వివిధ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమి జాతర మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్.

**జన్నారం 12 జనవరి( తెలంగాణ వీణ )**

నార్నూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జరిగిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్ష భూమి జాతర మహెూత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఏడాది ఎంతో భక్తిశ్రద్ధలతో బంజార సోదరులు ఈ జాతరను నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు వరుసలో ఉండి సబ్బండ వర్గాల ప్రజలకు న్యాయం కల్పిస్తుందన్నారు. శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మొదటిపేజీ తరువాయి

# ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**నిజామాబాద్ :తెలంగాణ వీణ**

సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపుతున్నట్లున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితసంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారు . కానీ, ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ వమ్ము చేస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయని ఆరోపించారు. మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ప్రశ్నించారు. గంగా జమునా తెహజీబ్‌లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని మండిపడ్డారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది? మైనారిటీ డిక్లరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. రూ.3000 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షాదీ ముబారక్ కింద రూ.1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొట్టారని విమర్శించారు. నిజామాబాద్‌లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలి. బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు.

మొదటిపేజీ తరువాయి

# 16 మందిని బలిగొన్న కాలిఫోర్నియా కార్చిచ్చు..

దక్షిణ కాలిఫోర్నియా కార్చిచ్చుపై అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అమెరికా చరిత్రలో చోటుచేసుకున్న అత్యంత దారుణమైన విపత్తుల్లో ఈ కాలిఫోర్నియా కార్చిచ్చు ఒకటని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఒక పోస్టు పెట్టారు.'లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు ఇంకా రగులుతూనే ఉంది. వాటిని ఎలా అదుపు చేయాలో రెస్క్యూ టీమ్స్‌కు అంతుబట్టడం లేదు. ఇప్పటికే పలు ఇళ్లు కాలిపోయాయి. ఇంకా చాలా ఇళ్లు కాలిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రదేశం అంతా మరుభూమిలా మారింది. దేశ చరిత్రలో ఇదే అత్యంత దారుణమైన విపత్తు. వాళ్లు మంటలను అదుపు చేయలేకపోతున్నారు. అందులో వాళ్ల తప్పేముంది..?' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.గత కొన్ని రోజులుగా రగులుతున్న ఈ కాలిఫోర్నియా కార్చిచ్చులో ఇప్పటివరకు 16 మంది ప్రాణాలు కోల్పోయారని అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 2 లక్షల మంది నిరాశ్రయులైనట్లు తెలిపింది. దాదాపు 10 వేల ఇళ్లు ఆ మంటల్లో కాలిపోయినట్లు వెల్లడించింది. మొత్తంగా 35 వేల ఎకరాల విస్తీర్ణంలో మంటలు వ్యాపించాయని, ఇది పరిమాణంలో మ్యానహట్టన్ కంటే రెండున్నర ఇంతలు ఎక్కువని యూఎస్ మీడియా పేర్కొంది.

# వర్గీకరణలో నేతకానిలకు ప్రాధాన్యత కల్పించాలి.

**- సాయిని ప్రసాద్ నేత ( ఎస్ సి టి ఛైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు టి ఎన్ ఎం వి ఎస్ )**

**జన్నారం 12 జనవరి ( తెలంగాణ వీణ )**

జన్నారం మండల కేంద్రంలోని ఎస్ పి ఎన్ కన్వెన్షన్ సెంటర్ లో ఆదివారం నేతకాని కులసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నేతకానిల మండల స్థాయి సమావేశంలో సాయిని ప్రసాద్ నేత ముఖ్య అతిథిగా పాల్గొని వర్గీకరణ అంశం పట్ల నేతకానిల అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ ఎస్సీ కులాల వర్గీకరణ అనేది కేవలంసోదర కులాలకు సంబంధించిన అంశంగా పరిగణించకుండా దానిలో ఉన్న 59 ఉపకులాల అభిప్రాయాన్ని,నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని ముందుకు సాగాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ పట్ల నేతకానిలు 100 శాతం వర్గీకరణ జరగాలని కానీ, అది రాజ్యాంగబద్ధంగా ఎవరి జనాభా దమాషా ప్రకారం వారిని గుర్తించి రిజర్వేషన్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేతకానిలను ప్రత్యేక గ్రూపుగా గుర్తించి, కేటగిరీ డి లో నేతకానీలను చేర్చి 5 శాతంరిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐక్యంగా ఉంటూ ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని కుల సంఘ నాయకులకు సూచించారు. రానున్న రోజుల్లో నేతకానిల ఆత్మగౌరవ సభను జన్నారం మండల కేంద్రంలో పెద్దఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు దానికి కుల సంఘపెద్దలు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ వెంకటేష్ నేత, మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, అలాగే ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ జాడి ముసలయ్య, ముడిమడుగుల శంకర్ గార్లు హాజరైతునట్లు తెలిపారు. ఈ సభలో నేతకాని కులస్తులందరూ భాగ్యస్వామ్యమై పెద్దఎత్తున తరలిరావాలని ఆ సభ విజయవంతం చేసేదిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐక్యతలో భాగంగా కులసంఘ అభివృద్ధిలో భాగంగా రూపొందించిన2025 నూతన సంవత్సర కాలసూచిని ఆవిష్కరిం,చారు .

ఈ కార్యక్రమంలో నేతకాని కులసంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, పట్టణ అధ్యక్షులు దుర్గం వసంత్, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వినోద్, సీనియర్ నాయకులు జునుగురి మల్లయ్య బండారి స్వామి, దత్తు కృష్ణ, నిలం రాజన్న, హనుమయ్య, తదితరులు హాజరయ్యారు.






మొదటిపేజీ తరువాయి

# రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ గాంధీ దాకా

వానాకాలం గుండు సున్నా.. యాసంగికి ఎగవేతలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఊర్లోకి వస్తే ఎకరాకి 15 వేలు ఇవ్వాల్సిందే అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఒక్క పంటకు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇవ్వడం లేదని.. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి నోరు పెంచి అరిచారని అన్నారు. అధికారంలోకి వచ్చాక రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తానని చెప్పి 9 వేలు ఎగ్గొట్టి ఆరు వేలు మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే కేవలం పది లక్షల మందికి మాత్రమే రైతు భరోసా అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఉపాధిలో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ఒక ఎకరం భూమి ఉన్న వారిని కూడా రైతులుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమి ఉన్నోళ్లకు నష్టం.. భూమి లేనోళ్లకు లాభం కలిగించేలా సర్కారు చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీలో మట్టిపనికి పోయేటోళ్లకు నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపాదనలు చేసేటప్పుడు కనీస సోయి లేకుండా పోయిందని.. మెడమీద తలకాయ ఉన్నోళ్ళు ఇట్లా చేస్తారా అని అన్నారు. మట్టిపనికి పొయెటోళ్లంతా కూలీలే.. వారందరికీ వ్యవసాయ కూలీలుగా గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.కనపడ్డ దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ అన్నాడని.. ఏడాది గడిచినా ఇంతవరకు రైతు రుణమాఫీ కాలేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి బుకాయింపులు మాని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గుండాలతో కొట్టించుడు, చిల్లరగాల్లతో తిట్టించుడు మానుకోవాలని హితవు పలికారు. అడుగడుగునా దగాతో రైతుల్ని నట్టేట ముంచారని మండిపడ్డారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారని అన్నారు. పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు ఓట్లు గల్లల వేసుకోవడానికి ఇచ్చిన ప్రధానమైన ఐదు హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# అధికారులతో పాటు ఎవరినీ వదిలిపెట్టం..

నిధులు అడిగితే కాంగ్రెస్ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తెలిపారు. తన నియోజకవర్గంలో 50 శాతమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా 50 శాతం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో 18,500 కుటుంబాలకు దళిత బంధు ఇచ్చామని గుర్తుచేశారు. రెండో విడత దళితబంధు ఇవ్వాలని కోరామని చెప్పారు.మీరు బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని కాంగ్రెస్ నేతలను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు. రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అమ్ముడుపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే పదవి సంజయ్‌కు కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నారు. దమ్ముంటే సంజయ్ రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌తో గెలవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు. మూడేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు అధికారులతో పాటు ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. పోలీసులకు కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాల గురించి చర్చ సమయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా సంజయ్‌ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లడం గమనార్హం.

# కాంగ్రెస్ పార్టీనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు.

**జన్నారం 12 జనవరి ( తెలంగాణ వీణ )**

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, వాయినాడ్ పార్లమెంట్ సభ్యురాలు అయిన శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారంమండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలోజన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ పసివుల్లా, నాయకులుదాముక కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, సయ్యద్ ఇబ్రహీం, అజ్మీర నందు నాయక్,ఎండీ అజార్, గాజుల సత్తయ్య, కోల పద్మారావు, ముత్యం రాజన్న, పాదం రాకేష్, అబ్దుల్ ముజ్జు, ఆకుల రాకేష్ గౌడ్, నస్పూరి సత్తయ్య, దుమల్ల ప్రవీణ్, ఉప్పు భూమరెడ్డి, కుంట పోశెట్టి, కంప సుధీర్ కుమార్, ఉర్వేత ధర్మ పటేల్, ఎల్లా నాగేందర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన వజ్రేశ్ యాదవ్

**తెలంగాణవీణ, జవహర్ నగర్:**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లోని %ు%99 న్యూస్ చానల్ నూతన క్యాలెండర్ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, ఐక్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ లో హఠయోగ ఆశ్రమ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించ వలసిందిగా ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు పడకండి శంకరాచారి వజ్రెష్ యాదవ్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. మన భారతీయ సనాతన యోగవిద్యను చిన్న పెద్ద అనే వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట సేపు సాధన చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడమే కాకుండా మంచి క్రమశిక్షణ కలబడుతుందని, దీర్ఘకాలిక రోగాలతో పాటు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా సాధకుని చుట్టూ ఒక రక్షణ వలయం ఏర్పడుతుందన్నారు. మా ఆశ్రమం ద్వారా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా యోగ విద్యను అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుండి తగిన ప్రోత్సాహం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య సంఘం కాప్రా మండల అధ్యక్షులు మారోజు రమేష్ బాబు చారి, హఠ యోగ ఆశ్రమ ఉపాధ్యక్షులు ఆకుల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బొల్ల పద్మారావు ముదిరాజ్, కార్యదర్శి నాగపురి మహేష్, సహాయ కోశాధికారి మార్గం సంతోష్, ముఖ్య సలహాదారులు మేకల హరీష్ రెడ్డి, డీ ఎస్ ఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ రజక, జవహర్ నగర్ యూత్ ప్రెసిడెంట్ మామిడిపల్లి పరమేష్ చారి, కార్యదర్శి మద్నగారం అర్జున్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్కుంట్ల రుద్రాచారి తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగ్ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అకస్మార్తిక మృతి

**తెలంగాణ వీణ,చేగుంట**

నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ గారు నిన్న హఠాత్తుగా మరణించారు వారి పై దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి అంతిమ యాత్ర లో పాల్గొని అమర్ హే ఆకుల శ్రీనివాస్ అమర్ హే అమర్ హే నినాదాలతో యాత్రను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ఒక సోదరుడిగా 40 సంవత్సరాలు నాకు ఏళ్ల వేళలా తోడుగా ఉండి నార్సింగ్ మండలంకి ఒక సుపరిచుడిని కోల్పోవడం మా పార్టీకి నార్సింగ్ ప్రజలకు తీరని లోటు వారి కుటుంబానికి ఎప్పుడు తోడుగా ఉంటామని చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు అన్ని మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు





# స్వామి వివేకానంద స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం....

**ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి..**

**తెలంగాణవీణ , కాప్రా :**

సామాజిక సేవ, దేశ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడంలో నేటి యువత కీలక భూమిక పోషించాలని,కులాలు, మతాల ఉన్మాదానికి వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలని వివేకానంద పిలుపు ఇచ్చారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర అన్నారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ యువతకు బలీయమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని వారు అన్నారు.యువత విద్య, ఆరోగ్యం, వారి హక్కులను పరిరక్షించడం, హామీ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి పెడితే అధిక యువ జనాభా కలిగిన మనదేశం విపరీతమైన వృద్ధిని సాధించవచ్చన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన యూత్ ఇన్ ఇండియా 2022 నివేదిక 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల పౌరులందరినీ యువతగా భావించిందని, కేంద్ర ఆరోగ్య, కుటుంబ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదిక 2021లో దేశ జనాభాలో యువత 27.2 శాతంగా ఉన్నారని, ఈ వాటా 2036 నాటికి 22.7 శాతానికి తగ్గుతుందని అంచనా వేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత దేశ భవిష్యత్తు అని చెప్పడంతోనే సరిపోదని, దేశ సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆశించిన ఫలితాలు, అనుకున్న లక్ష్యాలను చేరగలమన్నారు. వేగంగా విజయ తీరాలు చేరాలంటే వినూత్న ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, జట్టు పని, సమస్య పరిష్కారంతో కూడిన సామర్థ్యాలు అవసరమన్నారు. మన దేశంలో యువతను రెండు సమూహాలుగా వర్గీకరించవచ్చన్నారు. అవి ఒకటి విద్యావంతులై అభివృద్ధి చెందిన వారు, రెండు నిరక్షరాస్యులై అభివృద్ధి చెందని సమూహమన్నారు.మొదటి వర్గం వారు నిరుద్యోగం,విద్యా సమస్యలు, పెరుగుతున్న పోటీ, అవకాశాల కొరత, మానసిక ఒత్తిడి మొదలైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.



రెండవ వర్గంలో కొంత మంది చట్టంతో సరైన అవగాహన లేక నేరాలు చేయడం, మాదక ద్రవ్యాల వ్యసనం, బిక్షమెత్తుకోవడం, పేదరికం, అణగారిన జీవితాలు వంటి సమస్యలను ఎదుర్కుంటున్నారన్నారు. రెండవ సమూహంపై అధిక దృష్టి సారించాలన్నారు. చాలా మంది యువత విద్య, ఆర్థిక సహాయం, వ్యవస్థాపక అవకాశాలను పొందలేకపోతున్నారన్నారు. విద్యతోపాటు యువత డిమాండ్ ఉన్న నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నియోజకవర్గ నేతలు అజీమ్ పాషా, ఇంతియాజ్, పర్వేజ్, మాసం...ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, బ్రహ్మం, హరికృష్ణ, సాయి, మనోహర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు..వందలాది మందికి ఉపాధి కల్పించిన వ్యక్తి మన్నే

**తెలంగాణ వీణ/తార్నాక:**

ప్రముఖ పారిశ్రామిక వేత్త మన్నే సుబ్రమణ్యం 24 డిసెంబర్ మృతి చెందిన విషయం తెలిసిందే. అమరులైన ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం సంస్మరణ సభను ఆదివారం తార్నాక లోని మర్రి కృష్ణ హాల్ లో మన్నే నాగమల్లేశ్వరీ, సుబ్రమణ్యం మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అయిన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు మిత్రులు ,సన్నిహితులు,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకున్నారు. పలువురు మాట్లాడుతూ. స్వ శక్తితో గొప్ప పారిశ్రామిక వేత్త ఎదిగిన వ్యక్తి అని,వేలాది మందికి ఉపాధి కల్పించి, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతోమంది సహాయ సహకారాలు అందజేసిన వ్యక్తి అని మితంగా మాట్లాడుతూ. అనుకున్న రంగంలో ఎదిగి ఇలా ఆకస్మికంగా మృతి చెందడం దూరద్రుష్టమన్నారు. ఆ కుటుంబనికి అన్ని విధాలుగా అండదండలు అని మన్నే సుబ్రమణ్యం మిత్ర మండలి అన్నారు.



# సందడిగా సంక్రాంతి సంబరాలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

హరిదాసులు, డూ డూ బసవన్న గంగిరెద్దులు, భోగిపండ్లు, పంతంగులుసంక్రాతి వేడుకల్లో తార్నాకలోని నారాయణ పాఠశాల విద్యార్థులు సందడి చేశారు. సంక్రాంతి వేడుకలను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసులు, పల్లెటూరి రైతుల వేశధారణలో పాఠశాలకు హాజరై అందరిని ఆకట్టుకున్నారు. ఈ వేడుకలను పురష్కరించుకుని స్కూల్ ప్రిన్సిపాల్ పర్వీన్ చిన్నారులైన విద్యార్థులకు తలపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుష్యమాసం చలికాలంలో జరుపుకునే సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పండుగలు, పర్వదినాలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్రావు, ఈ చాంప్స్ కోఆర్డినేటర్ లక్ష్మీభవాణి, ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ నూర్,సరితా, షాహీన్, మహేందర్. నరేష్, ఉపాద్యాయలు పాల్గొన్నారు.




# మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.తిరుమలగిరి ప్రాంతం చంద్రగిరి కాలనీకి చెందిన లింగరాజు(58) గత కొంత కాలంగా మతిస్థిమితి సరిగ్గా లేదు. ఈయన కొన్ని నెలల నుంచి హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8లో ఉన్న గాయత్రి సేవా సంస్థకు వెళు తున్నాడు. ఇదే క్రమంలో ఈనెల 3న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. ఇంతకి తిరిగి రాలేదు. గాయత్రి సేవా సంస్థను సంప్రదించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కుటుంభ సభ్యులు ఓయూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బిజెపి సీనియర్ నాయకులు బిఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కంటోన్మెంట్ మూడో వార్డు మడ్ ఫోర్ట్ డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బి జె పి మహిళా మోర్చా, బి జె పి మహంకాళి అధికార ప్రతినిధి బి.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి బోర్డ్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ హాజరయ్యారు.. రామకృష్ణ మాట్లాడుతూ..సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, మీరు వేసే రంగుల ముగ్గులు మీ జీవితంలో కొత్త వెలుగులు నిండి,అంతా మంచి జరగాలని అన్నారు.ఇందులో పాల్గొన్న మహిళలకు,యువతుల కు ప్రైజ్ లు అందజేసారు.పాల్గొన్న ప్రతి వారికి గిఫ్ట్ అందజేసామని నిర్వాహకులు బి.ఎన్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణ్,మధు, ప్రవీణ్,నీరజ్,పవన్, భాగ్య లక్ష్మి,రేఖ, అనురాధ,వినోద,విజయ లక్ష్మి,సవిత,వనిత,స్వాతి,వైశాలి,దీప,నందిని,అనిత తో పాటు మహిళా మోర్చా మహంకాళి జిల్లా నాయకురాలు లు పాల్గొన్నారు.



## భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణా వీణ హైదరాబాద్**

భోగి మంటలు అందరి జీవితాల్లోభోగ భాగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు , ఆనందం నింపాలని.సంస్కృతి సంప్రదాయాలు పరిమళించే అతి పెద్ద పండుగ సంక్రాంతి పండగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సహాలతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని సంక్రాంతి ప్రకృతితో అనుసంధామైన రైతుల పండుగ .బోగి మంటలు అందరి జీవితాల్లో బోగా భాగ్యాలు ప్రసాదించాలని.ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని సంస్కృతి సాంప్రదాయాలు పరిమళించే అతి పెద్ద పండగ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## పి జి ఆర్ కు నివాళులు

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ఖైరతాబాద్ చౌరస్తాలో మాజీ సీఎల్పీ నేత దివంగత పి.జనార్దన్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నెక్లెస్ రోడ్ లోని ప్రసాద్ ఐమాక్స్ దగ్గర పీజేఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును సందర్శించారు. కార్యక్రమంలో పీజేఆర్ కుమార్తె కార్పొరేటర్ విజయరెడ్డి, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ మత ప్రాశస్త్యం కోసం కృషిచేసిన తత్వవేత్త.. వివేకానందుడు..

### బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

విదేశాల్లో హిందూ మత ప్రాశస్త్యం కోసం కృషిచేసిన తత్వవేత్త ఆశయాలు అనుసరణీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి పంప్ హౌస్ సమీపంలో స్వామి వివేకానంద వెల్ ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వివేకానంద 161 వ జయంతి కార్యక్రమంలో జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ వివేకానందుడు గొప్ప తాత్త్వికు డని అని ఆయన చేసిన బోధనలు ప్రసంగాలు అన్నిమతాల్లో ఏకత్వాన్ని సూచిస్తాయని అన్నారు. రామకృష్ణ మఠాన్ని ఏర్పాటు చేసి యువతకు దిశ నిర్దేశం చేసాడని తెలిపారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా వృద్దులకు బ్లాంకెట్లు వితరణ చేయగా వీఆర్ హాస్పిటల్ ఎండి. నందకిషోర్ యువతకు టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్ రెడ్డి, సంక్షేమ సంగం నాయకులు మద్ది భాస్కర్ రెడ్డి,శశి రాజ్ యాదవ్, దయానంద్ యాదవ్, ముత్యాలు, దాదారావ్. జీతూ యాదవ్, మల్లేష్ యాదవ్, మదు,సుధాకర్, కృష్ణ, కుమార్ వర్మ. రంగా రెడ్డి, వినోద్ కుమార్, జ్యాంప్రకాష్,రాజు పాల్గొన్నారు.

## పేదల పక్ష పాతి పి జె ఆర్... ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు ..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

కార్మిక నాయకుడు,పేదల పక్ష పాతి పిజె ఆర్ జయంతి కార్యక్రమం జేబీఎస్ చౌరస్తాలో ఆదివారము నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి .బి. దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమం కోసం నిరంతరం పాటు పడ్డారని పేదల పక్షపాతి అని అన్నారు. కంటోన్మెంట్ నాయకులతో ప్రజలతో జనార్దన్ రెడ్డి కి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, జమీల్, ప్రభుగుప్త, అన్నానగర్ మురళి,శ్రీనివాస్ తదితరులు . పాల్గొన్నారు.




## నాచారంలో ఘనంగా అక్షాంత్ పడాల జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, తెలంగాణ వీణ...**

ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారంలో ఆదివారం అక్షాంత్ పడాల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సైనికులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్ రెడ్డి పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**తెలంగాణ వీణ ఆలేరు మండలం జనవరి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడికి నిరసన వ్యక్తం చేస్తుండగా ఆదివారం ఆలేరు పట్టణానికి చెందిన పలువురు నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి ఘట్కేసర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయినవారిలో ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం,విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్, దూసరి గణేష్, కొలుపుల హరినాథ్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు



## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

### – షారాజీపేటలో డప్పులతో ప్రచారం

**తెలంగాణ వీణ ఆలేరు మండలం జనవరి 12**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, జాతీయ నాయకులు మంద శంకర్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శరాజిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి, ఎం ఈ ఎఫ్, కళా మండలి మరియు అనుబంధ సంఘాల ప్రచార సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ, ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వెయ్యి గొంతులు లక్ష డప్పులతో హైదరాబాదులో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. జనవరి 27న మాదిగల డప్పు చప్పులతో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోరకై జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డబ్బులు సంకన వేసుకొని రావాలని పిలుపునిచ్చారు. జనవరి 29న ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలంకు వస్తున్న మాదిగ కళాకారుల రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుకు కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ పుట్టల కిష్టయ్య, దిలీప్,కృష్ణ,యాదగిరి,కిష్టయ్య, చంద్రయ్య, రాములు మహేందర్,అనిల్,ప్రకాష్, అనిల్,సాయి, తదితరులు పాల్గొన్నారు



## రాజేంద్రనగర్ లో ఘనంగా యువజన దినోత్సవం

**రాజేంద్రనగర్, జనవరి 12 తెలంగాణ వీణ :**

స్వామి వివేకానంద 162 వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా యువ మూర్చ ఆద్వర్యంలో రాజేంద్రనగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణ లో యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు.రాజేంద్రనగర్ కు చెందిన మొత్తం 8 టీమ్ లు పాల్గొనగా బుద్వేల్ కు చెందిన యువకులు మొదటి బహుమతి కెప్టెన్ శత్రుఘ్న టీమ్ గెలుపొందిం ది. రెండవ బహుమతి కెప్టెన్ జగదీష్ కుమార్ లు గెలుపొందారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాయి నాయక్ గెలుచుకున్నారు. క్రికెట్ పోటీలు బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఆర్గనైజర్స్ జి. బాబురావు , ఈ.వేణుగోపాల్, వేముల దయాకర్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ వివేకానంద చితపడానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ... స్వామివివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమరేందర్, ధీరజ్ యాదవ్, డి.యాదగిరి, రమణ, మల్లేష్, ఎం.భాస్కర్ యాదవ్, స్వామి, పి.రాజు, రఘుమారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి

**మెట్ పల్లి తెలంగాణ వీణ(జనవరి12)**

ముస్లిం సెంట్రల్ కమిటీ మెట్పల్లి అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ రజీయుద్దీన్ అక్తర్ జానీకి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల నియోజకవర్గ ప్రచార కార్యదర్శి పుల్ల రాజా గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షున్ని సన్మానించిన

### – రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్

**తెలంగాణ వీణ వలిగొండ మండలం జనవరి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెండోసారి భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నియమించబడిన బోళ్ల సుదర్శన్ ని సన్మానించిన బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సభ్యులు ఎలె చంద్రశేఖర్ . మండలంలోని ఆదివారం రోజున పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సుదర్శన్ ని సన్మానించి. అనంతరం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని అగ్రస్థానంలో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి మారోజు అనిల్ , మండల ఉపాధ్యక్షులు గంగాధర్ దయాకర్ ,కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం , బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్ , బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ రెడ్డి, అమన గంటి శివ, కీర్తి వెంకటేశం, నరేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### ఎలిమినేటి జంగారెడ్డి, లలిత సౌజన్యంతో బహుమతులు ప్రధానం

**తెలంగాణ వీణ వలిగొండ మండలం జనవరి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామ ఆడపడుచులకు ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలలో దాదాపు 60 మంది పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న గ్రామం ఆడపడుచులకు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి లలితల సౌజన్యంతో వారి కుమారులు ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలలో పాల్గొన్న వారిలో మొదటి బహుమతి గెలుపొందిన శ్రావణి కి 2016/- లు రెండవ బహుమతి గెలుపొందిన మనీషా కు 1016/- లు, మూడవ, నాలుగవ, ఐదవ, ఆరో బహుమతులుగా చీరలు, ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగినది. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పైల్వాన్ పురం పాఠశాల ఉపాధ్యాయురాలులు పాల్గొని ఆ ముగ్గుల పోటీలను పరిశిలించి ఈ బహుమతులకు ఎంపిక చేయడం జరిగినది. ఎంపిక చేసిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులుగా టిఫిన్ బాక్సులు ప్రధానం చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన గ్రామంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఆడపడుచులకు సంక్రాంతి ముగ్గులు పోటీలు నిర్వహిస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నో సేవా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా చేస్తున్నానని మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ మహిళలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం జనవరి 11**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని రక్తదాన శిబిరం నిర్వాహకులు యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి ని అభినందించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, సింగల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్ఓ, తహసిల్దార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పైళ్ళ సోమిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండెగోని రామచంద్ర గౌడ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
13 సోమవారం జనవరి 2025
జనరల్
NEWS

## ఇష్టపడి.. కష్టపడి చదవండి: ఎంఈఓ పిలుపు

## 65 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ.

**నాగర్ కర్నూల్ జనవరి12, తెలంగాణ వీణ .**

విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానియోల్ పిలుపునిచ్చారు.మున్సిపాలిటీ పరిధిలోని చుక్కాయిపల్లి గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ మాచుపల్లి కిష్టయ్య ఆరవ వర్ధంతి సందర్భంగా ఆదివారం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో 65 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఆయన తనయుడు గణపతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను ప్రత్యేక శ్రద్ధతో విని పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. చదువే జీవితానికీ అదెరువ్వని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక శ్రద్ధతో చదివి ప్రయోజకులై కన్నతల్లిదండ్రికి, జన్మనిచ్చిన ఊరుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎంఈఓ సూచించారు.మాజీ సర్పంచ్ దివంగత తన తండ్రి కిష్టయ్య స్మారకార్థం తనయుడు గణపతి ముందుకొచ్చి గ్రామానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి ఇమ్మానియేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి సతీమణి అనిత, కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు శంకర్, బాలాజీ గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా వివేకానంద 163 వ జయంతి

## యువతకు స్ఫూర్తి వివేకానంద!

**ఆధ్యాత్మిక భావనతోనే శాంతి! చిన్నంబావి ఎస్సై జగన్మోహన్.**

**తెలంగాణ వీణ చిన్నంబావి మండలం**

యువత దేశం కోసం, దేశ రక్షణ కోసం అయినా లేదా సామాజిక స్ఫూర్తితో సమాజ సేవకైనా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని చిన్నంబావి మండల ఎస్సై జగన్మోహన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భోగరాజు వెంకటేష్ ఆధ్వర్యంలో వివేకానంద 163 వ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక ఎస్సై జగన్మోహన్ పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో యువత అందరూ కుల, మతాలకతీతంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, సామాజిక స్ఫూర్తిని అలవర్చుకొని కలిసి,మెలిసి ఐక్యతగా సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రజిని బాబు, ఉపాధ్యక్షులు పెరుమాల శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పూజారి నరసింహ యాదవ్, గ్రామ యువకులు సాయి శంకర్, బిచ్చన్న, బొల్లు శ్రీనివాస్, రాముడు, యుగంధర్, పెరుమాల వెంకటేష్, కిరణ్ కుమార్, బొల్లు కుర్మయ్య, కరాల రమేష్, శంకర్, కేశవులు, మధు గౌడ్, కొమ్ము రమేష్ యాదవ్, నక్క నరసింహ, పోగుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ లో ముగ్గుల పోటీలు నేడు

**రాజేంద్రనగర్, జనవరి 11 తెలంగాణ వీణ :**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం ఉదయం ముగ్గుల పోటీలను రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయం ముందు ఉదయం 10 గంటలకు నుండి 12 గంటల వరకు రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ డివిజన్ మహిళ ప్రధాన కార్యదర్శులు కవిత, స్వప్న రెడ్డి లు ఒక ప్రకటన లో తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు చిన్నపిల్లల వైద్యాన్నిపుణులు డాక్టర్ అమరేందర్, అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్రా సంగీతా లు హాజరై ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేస్తారని తెలిపారు. ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం!

**– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-12తెలంగాణ వీణ**


వివేకానందుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం స్వామి వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వామి వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే విజయరమణ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పన, వివిధ రంగాల్లో నైపుణ్యతా శిక్షణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యచరణతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలక సతీష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు, ముస్త్యాల రవీందర్, నిర్వాహకులు సామల హరికృష్ణ, సామల రాజేంద్రప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమిరి శెట్టి రాజలింగం తదితరులు పాల్గొన్నారు..

## యువతకు వివేకానందుడు స్ఫూర్తి

**– కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు**

**సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జనవరి-12తెలంగాణ వీణ**

యువత, స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద నూట అరవై రెండవ వ జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యువశక్తి అనునది, అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని,నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు..



## నైనోనిపల్లి మైసమ్మ ను దర్శించుకున్న షాద్ నగర్ వాసులు.

**నాగర్ కర్నూల్, జనవరి 12, తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా లోని షాద్ నగర్ నియోజకర్గంలో ని వాసులు నాగర్ కర్నూల్ జిల్లా లోని పెద్ద కొత్త పల్లి మండలం పరిధిలోని నైనోనీ పల్లి మైసమ్మ దేవతను దర్శించుకున్నారు. అమ్మవారి నీ దర్శించుకోవడం చాలా సంతోష కరం. మాకు అని విధాల కరుణించాలని కోరారు. ఈ కార్య క్రమంలో మదారపూర్ మాజీ సర్పంచ్ బొమ్మ రంగయ్య గౌడ్. లక్నాపూర్ జ్యోతి రంగయ్య. చెన్న రెడ్డి. బొమ్మ రవి గౌడ్. కేతవత్ గోపాల్ నాయక్ . మదు సుధన్ రెడ్డి. మదు యాదవ్ .శ్రీనివాస్ యాదవ్ .తది తరులు పాల్గొన్నారు.





## ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-12తెలంగాణ వీణ**

అఖిల భారత విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద నూట అరవై రెండవ జయంతి సందర్భంగా స్వామీ వివేకానంద విగ్రహానికి కి పూలమాల వేసి జయంతి వేడుకులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ ఎస్ ఎఫ్ డీ, జిల్లా కన్వీనర్ విష్ణు భక్తుల రిషి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా,ఇంగ్లాండ్ లలో యోగ,వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనలు పరిచయము చేసే ఖ్యాతి అతనికి ఉందని గురువు కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడన్నారు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడని,ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసులోనే మరణించాడని,ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం" గా పంతొమ్మిది వందల ఎనభై నాలుగవ సంవత్సరంలో ప్రకటించిందన్నారు.

విద్యార్థులందరూ ఇలాంటి గొప్ప జాతీయవాద నాయకులను ఆదర్శంగా తీసుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఏబీవీపీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరవేణి అభిషేక్, అనిల్, ఆశిష్, కిరణ్, మహేష్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు..



## స్వామి వివేకానంద 162వ జయంతి.

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి .**

**నాగర్ కర్నూల్, జనవరి 11, తెలంగాణ వీణ**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో 10 వ వార్డ్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . అనంతరం కేక్ కట్ చేసి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానంద గురించి చేపడం జరిగింది యువత స్వామి వారిని స్ఫూర్తి తీసుకోవాలి అని అన్నారు..వివేకానంద యూత్ సభ్యులను సన్మానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
జనరల్
13 సోమవారం జనవరి 2025

# ఘనంగా గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ
- క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్..
- దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**పటాన్చెరు / జనవరి 12/ తెలంగాణ వీణ :**

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై, కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షకీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక హజరత్ సయ్యద్ నిజాముద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు అష్ఫల్, పరమేష్ యాదవ్, వెంకటేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పిజెఆర్ సేవలు చిరస్మరణీయం

- పిజెఆర్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు / జనవరి 12 / తెలంగాణ వీణ :**

బడుగు బలహీనవర్గాలకు పిజెఆర్ చేసిన సేవలు మరువలేనివని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, కార్మిక నాయకులు దివంగత పి.జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు చేసిన మహోన్నత వ్యక్తి పి జె ఆర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాం రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, అష్ఫల్, సంజీవ్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద గొప్ప తత్వ వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి.

- యువతకు స్వామి వివేకానంద చూపిన మార్గం అనుసరణీయం : నీలం మధు ముదిరాజ్.
- ఘనంగా స్వామి వివేకానంద జయంతి.
- ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నీలం మధు.

**పటాన్చెరు / జనవరి 12/ తెలంగాణ వీణ :**

నేటి యువత స్వామి వివేకానందను చూసి నేర్చుకోవాల్సింది, అనుసరించాల్సింది ఎంతో ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిట్కుల్ లోని %గ్లానూ% స్కూల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలు గుర్తింపు పొందిన తత్వ వేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారని ఆయన తెలిపారు, దేశ భవిష్యత్తు యువతతోనే ఉందని ఆయన చెప్పిన మాటలు అక్షరాల సత్యం అని ఆయన తెలిపారు. అన్ని భాషల్లో అనర్గళంగా మాట్లాడి సందేశం ఇచ్చే ప్రముఖ వ్యక్తిగా నిలిచారన్నారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా కూడా అనేక సందర్భాల్లో ఆయన కలంతో హిందూత్వాన్ని చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# జాతర మహోత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం.

- భానూర్ లో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్,కాట శ్రీనివాస్ గౌడ్.
- ఇరువురు కలిసి ఫలహారం బండి ఊరిగింపు ప్రారంభం.

**పటాన్చెరు / జనవరి 12/ తెలంగాణ వీణ :**

జాతర మహోత్సవాలకు గ్రామాల్లో బంధుమిత్రగణంతో అహల్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు, ఆదివారం పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారితో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా నిర్వాహకులు ఇద్దరు నాయకులతో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు అనంతరం అండూర్ సతీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు వద్ద ఇరువురు నాయకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు, కాట శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ అమ్మవారు అందరినీ సుఖసంతోషాలతో చూడాలని కోరుకున్నట్టు తెలిపారు, మన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం మంచి విషయం అని అన్నారు అనంతరం ముఖ్య అతిధులకు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, శ్రీశైలం, పాటి గోపాల్ యాదవ్, శివానందం, గోరేమియ, వి నారాయణ రెడ్డి, ముత్తంగి అశోక్, బంటు రాములు,నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, జితేందర్ గౌడ్, సుధాకర్ గౌడ్, మధు, శివ ,మహేష్, జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# దివంగత మాజీ సీఎల్పీ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 12**

దివంగత మాజీ సీఎల్పీ నేత ఈ జనార్ధన్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఖైరతాబాద్ డివిజన్లోని బి.జె.ఆర్.నగర్ లో మాజీ కార్పొరేటర్ ఎస్కె షరీఫ్, మహేష్ యాదవులు పిజెఆర్. విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ప్రజా నేత పి జనార్ధన్ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్,కృష్ణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణ వీణ వలిగొండ మండలం జనవరి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో ఇటీవల తాడి చెట్టు మీద నుంచి కింద పాడి గాయాలు అయినా గుండల రమేష్ ని ఆదివారం రోజునపరామర్శించి వారికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన మాజీ ఛైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భిక్షపతి,సింగిల్ విండో వైస్ చైర్మన్ భిక్షపతి,మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి,మాజీ పాల సంగం ఛైర్మెన్ సురేందర్, సత్యరాములు,శేఖర్ రెడ్డి,మచ్చెందర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేల గొంతులకు దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణ మద్దతు


అన్నదమ్ముల వలె ఎవరి వాటా వారు పంచుకుందాం

ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు, ఎస్సీలంటే 59 కులాలు

మీసాల ఎల్లేష్ దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

**తెలంగాణ వీణ కొల్లాపూర్**

ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును, ప్రతి ఒక్కరు స్వాగతించాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్ లు తెలిపారు. లక్ష డప్పులు వేల గొంతుకల సమావేశానికి దళిత జర్నలిస్ట్ ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆదేశాల మేరకు బోయిన్ పల్లిలోని ఏర్పాటు చేసిన సమావేశానికి, ముఖ్య అతిథిగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర సీనియర్ జర్నలిస్ట్ వార్త రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలంటే కేవలం మాదిగ, మాలలు మాత్రమే కాదు అని, ఎస్సీలంటే 59 కులాలు అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఎవరి వాటా వారు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు - వేల గొంతుకల కార్యక్రమానికి దళిత జర్నలిస్టు ఫోరం సంపూర్ణంగా మద్దతిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిలు సాగర్, రఘురాజు, కార్యవర్గ సభ్యులు మూర్తి, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# భారత దేశ చైతన్యానికి స్ఫూర్తి స్వామి వివేకానంద

స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాస రెడ్డి

నల్లగొండ జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 12, తెలంగాణ వీణ :**



భారతదేశ యువత చైతన్యానికి స్ఫూర్తి, దిక్సూచి స్వామి వివేకానంద అని స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు పశ్య శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి లు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా ఇందిరా చౌక్ సమీపంలో గల వివేకానంద కాంస్య విగ్రహానికి సీనియర్ పాత్రికేయులు నూకల నరేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి దేశం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మన దేశ చరిత్ర మరువని మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని వారు ఆయన సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని భారతీయ సంస్కృతిక మూలాలను దేశ ఖ్యాతిని కాపాడుకోవాలని కోరారు. గుండా రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,గెల్లి అప్పారావు, కుక్కడపు రామ్మోహన్ రావు, అంకతి అప్పయ్య, బొంత రామిరెడ్డి, తండు సైదారత్నం, పొట్టుముత్తు దయానంద్, సోమలక్ష్మి,పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు,కోటా సూర్య ప్రకాష్ రావు, మాశెట్టి అనంత రాములు తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం జనవరి 12**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం శనివారం భువనగిరి లో బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం పైన దాడి జరిగిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బిఆర్ఎస్ నాయకులను మోత్కూర్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మోత్కూర్, అడ్డగూడూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, మోత్కూరు పట్టణ అధ్యక్షులు జంగ శ్రీనివాస్, అడ్డ గూడూరు మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మదర్ డెయిరి డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి, కొండ సోంమల్లు,గజ్జి మల్లేష్,పాశం విష్ణువర్ధన్,కూరెళ్ళ వీర పెద్దలు తదితరులు ఉన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా
13 సోమవారం జనవరి 2025




# సంక్రాంతికి 'జైలర్ 2' స్పెషల్ గ్లింప్స్.

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్ రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం.అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. జైలర్ 2 ప్రోమోను పొంగల్ కానుకగా విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన షూట్‌ని కూడా డిసెంబర్‌లోనే మేకర్స్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## ఈ సీన్స్ పడి ఉంటే థియేటర్లు బద్దలయ్యేవి..

### 'పుష్ప రీలోడెడ్' గ్లింప్స్ రిలీజ్



ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్'. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే.ఇప్పటికే బాహుబలి 2 రికార్డుతో పాటు బాలీవుడ్ అత్యధిక కలెక్షన్ల రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ క్రమంలోనే పుష్ప 2 మేకర్స్ సినిమా లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో విడుదలకు ముందు డిలీట్ చేసిన 20 నిమిషాలను యాడ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ముందుగా జనవరి 11న యాడ్ చేద్దామనుకున్నా మేకర్స్ అనుకోని కారణాల వలన జనవరి 17కి వాయిదా వేసింది. తాజాగా 20 నిమిషాల డిలీటెడ్ సీన్స్‌కి సంబంధించిన ప్రోమోను విడుదల చేసింది చిత్రబృందం.ఈ డిలీటెడ్ సీన్స్‌లో పుష్ప ఎంట్రీ సీన్‌లో వచ్చిన ఫైట్‌లో వాటర్‌లో పడడంతో కట్ అయిన సీన్‌ను యాడ్ చేస్తుండగా.. దీనితో పాటు కన్నడ నటుడు తారక్ పొన్నప్పతో వచ్చే యాక్షన్ సీన్‌ని కూడా జత చేయబోతున్నట్లు తెలుస్తుంది.

## హనుమాన్ ఓ మాయాజాలం..

### ప్రేక్షకులకు డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కృతజ్ఞతలు



తెలుగు ఇండస్ట్రీ నుంచి విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది హనుమాన్.ప్రశాంత్ వర్మదర్శకత్వంలో సూపర్ హీరో ఫిల్మ్‌గా విడుదలైన ఈ చిత్రం ఉత్తరాదిన కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది. ఈ మూవీ సక్సెస్‌ఫుల్‌గా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఓ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు ప్రశాంత్ వర్మ.హను-మాన్ అందుకున్న అపారమైన ప్రేమ, అభిమానానికి నేను నిజంగా కృతజ్ఞుడను. మన పురాతన ఇతిహాసాలను ఆధునిక సూపర్ హీరోతో జోడించి చూపించిన విజన్‌ను మనం షేర్ చేసుకున్నప్పటి నుండి నేటి వరకు ఏడాది పూర్తయింది. ఈ మాయాజాలాన్ని సృష్టించడంలో తమ మనస్సును పెట్టిన అద్భుతమైన నిర్మాతలు, తారాగణం, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.హనుమాన్ నాకు హిట్ కంటే ఎక్కువ ఇచ్చింది. అది నాలో ఆశలను రేకెత్తించింది. ఆ అభిరుచి, ఆశీర్వాదాలు అద్భుతాలు జరిగేలా చేసింది. మీ విశ్వాసం, మద్దతుకు ధన్యవాదాలు. మనమంతా కలిసి మనందరినీ ఏకం చేసే, మనకు స్ఫూర్తినిచ్చే కథలను వేడుక చేసుకుందాం అని ట్వీట్ చేశాడు. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.ప్రశాంత్‌శర్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూనే హనుమాన్ సీక్వెల్ అప్‌డేట్ ఇవ్వాలని అడుగుతున్నారు. కన్నడ స్టార్ యాక్టర్ రిషబ్ శెట్టి లీడ్ రోల్‌లో వస్తోన్న జైహనుమాన్ షూటింగ్ దశలో ఉండగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## దుబాయ్ రేసింగ్ ఈవెంట్ లో హీరో అజిత్ కు 3వ స్థానం... ప్రశంసల వర్షం

### అజిత్ టీమ్ పోడియం ఫినిష్

### త్రివర్ణ పతాకం చేతబూని ఆనందం వ్యక్తపరిచిన అజిత్

తమిళ అగ్ర హీరో అజిత్ కుమార్ బైక్, రేసర్ కూడా. తాజాగా ఆయన దుబాయ్ 24హెచ్ కార్ రేసింగ్ ఈవెంట్లో హేమాహేమీలతో పోటీ పడి మూడో స్థానంలో నిలవడం విశేషం. ప్రొఫెషనల్ డ్రైవర్లు పోటీ పడిన ఈ సర్క్యూట్ రేస్ లో ఆయన టీమ్ పోడియం ఫినిష్ అందుకోవడం హైలైట్ గా నిలిచింది. అజిత్ టీమ్ ఈ రేసులో జీటీ4 కేటగిరీలో పోటీపడింది. రేసు ముగిసిన వెంటనే అజిత్ భారత జాతీయ పతాకం చేతబూని సర్క్యూట్ లో కలియదిరిగారు. జెండా ఊపుతూ తన ఆనందోత్సాహాలను ప్రదర్శించారు.కాగా, అజిత్ దుబాయ్ కార్ రేసులో పతకం సాధించడంతో ఆయనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. టాలీవుడ్ యువ హీరో అక్కినేని నాగచైతన్య కూడా అజిత్ సాధించిన విజయం పట్ల స్పందించారు. "అజిత్ సార్... అదరగొట్టారు మీరు! ఏం జర్నీ, ఏం విజయం! మమ్మల్నిందరినీ గర్వించేలా చేసినందుకు మీకు శుభాభినందనలు" అంటూ ట్వీట్ చేశారు.ఇక, తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై కూడా అజిత్ ఘనత పట్ల స్పందించారు. అజిత్ సాధించిన విజయం భారత్ కు గర్వకారణమని తెలిపారు. ఏ రంగంలో అడుగుపెట్టినా తన అంకితభావం, తపనతో లెక్కలేనంతమందికి అజిత్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఇదే రేసింగ్ ఈవెంట్లో కొన్ని రోజుల కింద అజిత్ కారు ప్రాక్టీస్ సెషన్ లో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. వేగంగా దూసుకొచ్చిన అజిత్ కారు... ప్రొటెక్షన్ వాల్ ను ఢీకొని గింగిరాలు తిరుగుతూ రోడ్డుపై నిలిచిపోయింది. అయితే అజిత్ కేమీ ప్రమాదం కలగలేదు. ఆయనను మరో వాహనంలో రేసింగ్ ట్రాక్ నుంచి తరలించారు.



## కాలికి గాయంతో రష్మిక..

### ఫొటోలు పెట్టిన నేషనల్ క్రష్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవల ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇదిలావుంటే తన కాలి గాయంకి సంబంధించి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది ఈ భామ.సరే నాకు నేను నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటున్నాను. నా పవిత్ర జిమ్ మందిరంలో నేను గాయపడ్డాను. ప్రస్తుతం నేను హోప్ మోడ్ లో ఉన్నాను. కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పడుతుందో తెలీదు. ఆ దేవుడికే తెలియాలి. నేను మళ్ళీ తామా, సికిందర్, కుబేర సెట్స్ కి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాను. నేను ఆలస్యం చేస్తున్నందుకు నా దర్శకులకు సారీ. నేను త్వరగా తిరిగి వచ్చి యాక్షన్ చేయడానికి ప్రయత్నిస్తాను. ఈ లోపు నేను మీకు అవసరమైతే ఒక మూలాన కూర్చొని బన్నీ హాప్ వ్యాయామం చేయడానికి ప్రయత్నిస్తాను అంటూ రష్మిక చెప్పుకొచ్చింది.

## రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ..

### సందీప్ కిషన్ మజాకా టీజర్

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ సందీప్ కిషన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం ధమాకా ఫేం త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో నటిస్తోన్న చిత్రం మజాకా ఇప్పటికే లాంచ్ చేసిన మజాకా టైటిల్, ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ పంచె కట్టులో కొత్తగా కనిపిస్తూ సందడి చేస్తున్నాడు.తాజాగా మేకర్స్ టీజర్ లాంచ్ చేశారు. ఆర్కే బీచ్‌లో మందుకొడుతున్న ఇద్దరినీ స్టేషన్‌కు తీసుకొచ్చాం సార్.. హీరోహీరోయిన్లు స్టేషన్‌లో ఉన్న సీన్లతో మొదలైంది టీజర్. ఫన్ ఎలిమెంట్స్‌తో సాగనున్నట్టు టీజర్ చెబుతోంది. అక్కడ పోసుకున్నది బీరు కాదండి.. నా ఉసురు అని సందీప్ కిషన్ అంటుంటే.. నాకు తెలియక అడుగుతున్నాను బీర్ బెటరా.. విస్కీ బెటరా అని అడుగుతోంది రీతూవర్మ. దీనికి రకుల్ బెటరా.. రెజీనా బెటరా అంటే ఏం చెప్తానండీ అంటున్నాడు.ఈ చిత్రంలో రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేస్తున్నారు. ఈ మూవీని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. మజాకా ఓటీటీ, శాటిలైట్ రైట్స్ రూ.23 కోట్లకు అమ్ముడుపోయినట్టు ఫిలిం నగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.మజాకా టీజర్..



## పన్నెండేళ్లైనా తగ్గని క్రేజ్..

### విశాల్ మద గజ రాజకు టాక్ ఎలా ఉందంటే..?



తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో ఒకడు విశాల్ . విశాల్ నటించిన సినిమాల్లో ఒకటి మదగజరాజ. సుందర్ సీ డైరెక్ట్ చేసిన ఈ మూవీ యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కింది. 2013 పొంగల్ కానుకగా జనవరిలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాలతో వాయిదా పడుతూ.. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత నేడు థియేటర్లలోకి వచ్చేసింది.సోషల్ మీడియాలో వస్తున్న ట్రెండ్స్ ప్రకారం ఈ చిత్రం మంచి హిట్ టాక్ తెచ్చుకుంది. ప్రేక్షకులు థియేటర్లలో సినిమాను ఎంజాయ్ చేయడమే కాదు.. ఎక్స్‌లో పాజిటివ్ ట్వీట్స్‌తో సినిమాపై మరింత హైప్ వస్తోంది. దశాబ్దం కాలం తర్వాత సిల్వర్ స్క్రీన్‌పైకి వచ్చినప్పటికీ కామెడీ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం.ఈ చిత్రంలో అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ మూవీకి మల్టీ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ ఆంటోనీ

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written